# ఎన్నికల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

## - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10 ప్రజా జ్యోతి** జిల్లాలో మొదటి దశ ఎన్నికల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. రౌడీ షీటర్లు, సస్పెక్టులు మొదలైన వారిపై బైండోవర్ చర్యలు పూర్తయ్యాయి. లైసెన్స్ తుపాకులు పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయించారు. ఎన్నికలకు ఆటంకం కలిగించే వారికి, సోషల్ మీడియాలో తప్పుడు విద్వేషపూరిత ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ బూత్‌లోకి సెల్ ఫోన్లు, కెమెరాలు పూర్తిగా నిషేధం అన్నారు. ప్రజలు భయపడకుండా ఓటు వేసి, ఎక్కడైనా సమస్యలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

-10లో..



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 11 డిసెంబర్ 2025
www.prajajyothinews.com



# మాధవరం అవినీతి అక్రమాలపై ఆధారాలతో

# సమాధానం ఇస్తాను

**బోయినపల్లి రామన్నకుంట చెరువు వద్ద స్థానికులతో పర్యటిస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవిత**

బోయినపల్లి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష?రావు చేసిన అవినీతి, అక్రమాలపై ఆధారాలతో త్వరలోనే సమగ్ర సమాధానం ఇస్తానని జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. మాధవరం వ్యక్తిగత ఆరోపణలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని, అయితే ఆయన 15 ఏళ్లుగా చేసిన అవినీతి పనులన్నింటినీ రెండు రోజులలో జరపబోయే మీడియా సమావేశంలో బయటపడతానని ఆమె తెలిపాం ం.జాగృతి జనం బాటలో కార్యక్రమం భాగంగా కవిత బుధవారం కంట ోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ముందుగా బోయినపల్లి రామన్న కుంట చెరువును సందర్శించి పరిసర ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోయినపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మాట్లాడారు. అనంతరం మనోవికాస్ నగర్‌లోని ఎన్ఐఎంహెచ్, కేంద్రాలను

# సుస్థిర అభివృద్ధి లక్ష్యంపై జాతీయ సదస్సు

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న భారత రాష్ట్రపతి కార్యాలయ మాజీ ఓఎస్డి ప్రైస్ సెక్రటరీ సత్యనారాయణ సాహూ, తెలంగాణ మాజీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి.**

వివరాలు 4లో..



# 2025-26 ఆల్ ఇండియా ఎస్ బిఐ ఇంటర్ సర్కిల్ కబడ్డీ టోర్నమెంట్ హైదరాబాద్

**- ఆల్ ఇండియా ఎస్ బి ఐ ఇంటర్ సర్కిల్ కబడ్డీ**



శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి): టోర్నమెంట్ 2025-26 డిసెంబర్ 9, 2025న సాయంత్రం 6:00 గంటలకు హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర రెడ్డి ఇండోర్ స్టేడియంలో అధికారికంగా ప్రారంభించబడింది.ప్రారంభ సెషన్ ముఖ్యాంశాలుప్రతిష్టాత్మక ప్రారంభ సెషన్‌లో అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు.పొన్నంబలం మురుగన్, చీఫ్ జనరల్ మేనేజర్, కార్పొరేట్ సెంటర్ రవి కుమార్ వర్మ, జనరల్ మేనేజర్, ఎన్ డబ్ల్యూ- సతీష్ కుమార్, జనరల్ మేనేజర్, ఎన్ డబ్ల్యూ - ప్రియదర్శి పంకజ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ % సి డి ఓ కె. చంద్రశేఖర్,జనరల్ సెక్రటరీ, ఏఐఎస్బిఐ ఎస్ఎఫ్ హెచ్. శంకర్, ప్రెసిడెంట్,ఎస్బిఐ ఓ

వివరాలు 4లో..

# మానవత్వంతో పలకరించేందుకు వచ్చా

వివరాలు 8లో..



# సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి అధికారి శ్రద్ధగా పని చేయాలి

వివరాలు 8లో..



## కంటోన్మెంట్ వార్డు నెంబర్ ఒకటిలో 9 లక్షలతో భూగర్భ డ్రైనేజ్ పనులకు శ్రీకారం

### - పనులు ప్రారంభించిన కంటోన్మెంట్ నామినేటెడ్ మెంబర్ భానుకా నర్మదా





**బోయిన్ పల్లి, డిసెంబర్ 10. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని వార్డ్ ఒకటి సౌజన్య కాలనీ, పద్మావతి ఎన్క్లేవ్, మలాని కాలనీలలో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులను రూ. 9 లక్షల నిధులతో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద ప్రారంభించారు. ఈ సందరరేగా నర్మద మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ వ్యాప్తంగా భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సాధారణ ప్రజల సమస్యలను స్వయంగా పర్యటిస్తూ గుర్తించి పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఎంపీ రాజేందర్ ధోరణిని ఆమె ప్రశంసించారు. ప్రజావాణి వేదికగా కీలక సూచనలు అనంతరం ఎమ్మెల్యే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ బానుక నర్మద మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకోవడం అభినందనీయం అయినప్పటికీ, కంటోన్మెంట్ పరిధిలో మౌలిక వసతుల పనులన్నీ కంటోన్మెంట్ బోర్డు ద్వారానే చేపట్టబడుతున్నందున, వాటి పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం నుంచి రావలసిన టిపిటి బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఏ ప్రాతిపదికన జిహెచ్ఎంసిలో వార్డుల విభజన చేశారు

### ఆగ్రహం వ్యక్తం చేసిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)** జిహెచ్ఎంసిలో జరిగినా వార్డుల విభజనను బిజెపి పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి శాఖ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ సర్కిల్ ఆఫీసులో డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి ని కలుసుకొని ఫిర్యాదు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న జారీ చేసిన జీవో ప్రకారం ఇష్టం వచ్చినట్లుగా అడ్డగోలు రీతిలో వార్డుల విభజన చేశారని తీవ్రంగా మండిపడ్డారు. దీనిని బిజెపి తుర్కయంజాల్ శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకొని జనాభా ప్రాతిపదికన వైశాల్యం ఆధారంగా శాస్త్రీయ పద్ధతి శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించి విభజన చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో బిజెపి పార్టీ పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రామ్ రెడ్డి, బచ్చిగళ్ళ రమేష్,నోముల కార్తీక్,కొండ్రు పురుషోత్తం,నందగిరి సురేష్,కంచర మౌని దాసు,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి బండ రావిరాలను అభివృద్ధి చేస్తా

## బండ రావిరాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బంగారి నర్సింగ్ రావు

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)** మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బండ రావిరాల గ్రామపంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బంగారి నర్సింగ్ రావు తన ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వృద్ధులను మహిళలను యువకులను కలుసుకొని ఆప్యాయంగా పలకరిస్తూ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. తనను గెలిపిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. బండ రావిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి త్వరగా జరుగుతుందన్నారు. తాను సర్పంచిగా గెలుపొందితే గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఓటర్ల నుండి సానుకూలంగా స్పందన వస్తుండడంతో



గెలుపుపై బంగారి నర్సింగరావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రతి కాలనీలో త్రాగునీరు, సిసి రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాల సమస్యలకు పరిష్కారం చూపుతానన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కల సాకారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తనను ఆశీం-ర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# మాధవరం అవినీతి అక్రమాలపై ఆధారాలతో సమాధానం ఇస్తాను: జాగృతి కవిత

### - బోయినపల్లి రామన్న కుంట చెరువు వద్ద స్థానికులతో పర్యటిస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవిత



**బోయినపల్లి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష?రావు చేసిన అవినీతి, అక్రమాలపై ఆధారాలతో త్వరలోనే సమగ్ర సమాధానం ఇస్తానని జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. మాధవరం వ్యక్తిగత ఆరోపణలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని, అయితే ఆయన 15 ఏళ్లుగా చేసిన అవినీతి పనులన్నింటినీ రెండు రోజులలో జరపబోయే మీడియా సమావేశంలో బయటపడతానని ఆమె తెలిపారు. జాగృతి జనం బాటలో కార్యక్రమం భాగంగా కవిత బుధవారం



కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ముందుగా బోయినపల్లి రామన్న కుంట చెరువును సందర్శించి పరిసర ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోయినపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మాట్లాడారు. అనంతరం మనోవికాస్ నగర్‌లోని ఎన్ఐఎంహెచ్, కేంద్రాలను సందర్శించి దివ్యాంగ విద్యార్థులను పరామర్శించారు. మీడియా సమావేశంలో మాట్లాడిన కవిత,మాధవరం చేసిన అవినీతి పనులను అన్ని ఆధారాలతో వెల్లడించే బాధ్యత నాపైన ఉందని, ప్రజల ముందుగానే నిజాలు బయటపడతాయని చెప్పారు. నన్ను టిఆర్ఎస్ లో నిజాంబాద్ వరకే పరిమితం చేశారు. ఇప్పుడు జాగృతి అధ్యక్షురాలిగా ప్రతి నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నాను. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నాను,అని కవిత పేర్కొన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గ జాగృతి కన్వీనర్ స్వాతి, మౌనిక, పద్మ, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాలట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

- సర్పంచ్ గా అవకాశం కల్పించండి
- కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి
- న్యాలట గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోపని ఎల్లయ్య





**చేవెళ్ల డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** న్యాలట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా సర్పంచిగా అవకాశం కల్పించాలని న్యాలట గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోపని ఎల్లయ్య ప్రజలను కోరారు. చేవెళ్ల మండల పరిధిలోని న్యాలట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. కత్తెర గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా తనను గెలిపించాలని గోపని ఎల్లయ్య



ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. గ్రామంలో ప్రజలు ఎల్లన్నకు మద్దతుగా కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధిలైట్లు మంచినీటి సదుపాయం రైతుల అభ్యునతికి పాటుపడుతున్నారు. మీ బిడ్డగా ఆదరించాలని సర్పంచిగా గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

# కత్తెర గుర్తుకు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టండి.

**- కౌకుంట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి బచ్చంగారి నాగేశ్వర్ రెడ్డి**



**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):** కౌకుంట్ల గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కౌకుంట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి బచ్చంగారి నాగేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం కౌకుంట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి బచ్చంగారి నాగేశ్వర్ రెడ్డి ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో యువకులు మహిళలు ఆయనకు సాధారంగా స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... మీ బిడ్డగా గ్రామానికి ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులకు కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలు అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎవ్వరికీ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా పనిచేస్తానన్నారు. చేవెళ్ల మండలంలో కౌకుంట్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలంతా కత్తెర గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# కంటోన్మెంట్ లో ఊపందుకున్న పంచాయితీ ఎన్నికల ప్రచారం

**బోయినపల్లి బాపూజీనగర్ లో ఎన్నిక ప్రచారం చేస్తున్న వనపర్తి పెద్ద తాండ డి పంచాయితీ కాంగ్రెస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి జయమ్మ**

**బోయినపల్లి,డిసెంబర్ 10. (ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపి స్తుండడంతో గ్రామాలను వదిలిపెట్టిన అభ్యర్థులు కంటోన్మెంట్ ప్రాంతం లో నివాసితున్న గ్రామా ప్రజాకోసం ఈ ప్రాంతానికి వస్తున్నారు దితో ఎక్కడ చుసిన ఎన్నికల ప్రచార కోలాహలం కనిపిస్తుండటం తో కంటోన్మెంట్ లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. అయితే కంటోన్మెంట్ లో ఏమి ఎన్నికలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆశ్చర్యానికి గురిఅవుతున్నారు, గ్రామా లనుండి నగరానికి బతుకు దెరువు కోసం వచ్చి కంటోన్మెంట్ ప్రాంతం లో వివిధ ప్రాంతాల గ్రామస్థులు జీవనం సాగిస్తున్నఎళీళీ ఈనేపథ్యం లో ఆయా గ్రామా ప్రజలను ఆకట్టుకునేదుకు వివిధ ప్రాంతాల కు చెందిన గ్రామా పంచాయితీ ల అభ్యర్థులు నరం లోని కంటోన్మెంట్ ప్రాంతం లోని బోయినపల్లి ప్రాంతం బాపూజీనగర్ , కూలి అడ్డా , మహాత్మ నగర్ , న్యూ బోయినపల్లి కూలి లో వున్నా లో తమ ఓటర్లను కలుస్తూ ఇంటింటికి తిరుగుతూ తమకే ఓటు వేయాలంటూ బుధవారం



వనపర్తి పెద్ద తాండ డి పంచాయితీ కాంగ్రెస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి జయమ్మ వేడుకుంటున్నారు. అయితే స్థానిక కాంగ్రెస్ నాయకులూ కరణ్ సింగ్ , శ్రీకాంత్ , లు వారికీ మద్దతు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.

# ఛత్రినాక ఏసీపీ సి.హెచ్.చంద్రశేఖర కృషి అభినందనీయం

**-తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షులు**

**డా.రాజ్ నారాయణ ముదిరాజ్**

**హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** ప్రతి సంవత్సరం శాంతి, మత సామరస్యం, జాతీయ సమైక్యత పెంపొందించడానికి నిర్విరామంగా పాతబస్తీలోని ఛత్రినాక, మొగల్పురా, శాలిబండ పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేకించి ఛత్రినాక డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ సి. హెచ్. చంద్రశేఖర్ కృషి అభినందనీయమని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ అన్నారు. ఛత్రినాక డివిజన్ ఏసిపి ఆఫీసులో మొగల్పుర ఇన్స్ స్పెక్టర్ సి. శ్రీను, ఛత్రినాక ఇన్స్ స్పెక్టర్ కె. ఎన్. ప్రసాద్ వర్మ, శాలిబండ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ మహేష్ గౌడ్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పాతబస్తి ప్రజలకు పోలీసులు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ పాతబస్తీలో ప్రతి పండుగలకు మంచి పోలీసు బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేసి చేసి అన్ని పండుగలు శాంతియుతంగా పండుగలు, ఊరేగింపులు శాంతియుతంగా అయ్యేటట్టు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు సిబ్బందికి శాంతి సంఘాల నాయకులు కూడా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కో-ఆర్డినేటర్ జి. వేణుగోపాల్ తదితరులు ఏసిపి చంద్రశేఖర్ కు శాలువ కప్పి అభినందనలు తెలిపారు.





# గ్రామానికి సేవకుడిగా పనిచేస్తా

**- బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించండి**
**- కౌకుంట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి బార్లపల్లి మల్లారెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):** సర్పంచ్ గా గెలిపిస్తే పాలకుడిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని కౌకుంట్ల గ్రామ సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి అన్నారు. గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. మహిళలు ఆటపాటలతో తమ అభ్యర్థికి మద్దతుగా నిలిచారు. సర్పంచ్ అభ్యర్థి గడప గడపకు తిరిగి అవకాశం ఇవ్వాలని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని ప్రజా సంక్షేమం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గ్రామంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి ధ్యేయంగా పాలకుడిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు. భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామంలోని సమస్యలన్నిటిని పరిష్కరిస్తారని గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని బ్యాట్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



# దశ దినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి మాతృమూర్తి భారతమ్మ దశదినకర్మలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరై భారతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బండారు ఆగిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, దళిత రత్న అవార్డు గ్రహీత బురాని ప్రభాకర్ మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, బీమయ్య, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి హస్మత్ పేట్ లో 12వ మహా పడిపూజ మహోత్సవం

**- పడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**



**బోయిన్ పల్లి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హాస్మత్ పేట్,అంజయ్య నగర్‌లోని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద స్వామి మణికంఠ సన్నిధానం 12వ మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బి. లింగం స్వామి వారి బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి అయ్యప్ప వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీగా భక్తులు చేరుకుని భజనలు, పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తిరసాన్ని ఆస్వాదించారు. కార్యక్రమంలో దండుగుల యాదగిరి, మక్కల నర్సింగరావు, గోపాల్ ముదిరాజ్, కనకరాజ్, నర్సింగరావు, శ్రీనివాసరెడ్డి, కోమటి బాలరాజ్, బుర్ర యాదగిరి, నాగేష్, గురుస్వాములు, మహిళలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 11న అలుగ్లాజ్ లిమిటెడ్ పబ్లిక్ ఐపిఓ ప్రారంభం

HRS ALUGLAZE

**హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** అల్యూమినియం ఉత్పత్తుల రూపకల్పన, తయారీ, సంస్థాపనలో నిమగ్నమైన హెచ్ఆర్ఎస్ అలుగ్లాజ్ లిమిటెడ్ పబ్లిక్ ఆఫర్ నుండి రూ. 50. 92 కోట్ల వరకు సేకరించాలని యోచిస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఐపిఓ డిసెంబర్ 11న ప్రారంభమై 15న ముగుస్తుందన్నారు. కంపెనీ రూ. 10 ముఖ విలువ కలిగిన 53. 04 లక్షల ఈక్విటీ షేర్లను ఒక్కో షేరుకు రూ. 94-96 ధరల బ్యాండ్‌లో జారీ చేయాలని యోచిస్తోందన్నారు. షేర్లు బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో జాబితా చేయబడతాయని తెలిపారు.

# తప్పుడు ఆరోపణలు చేసిన వారు సమాధానం చెప్పాలని షోకాజ్ నోటీసులు

**- కోటి రూపాయల- పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):** మియాపూర్ లోని బస్ బాడీ వద్ద గల కాళీ మాత ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు అవకతవకలకు పాల్పడుతున్నాడని తప్పుడు ప్రచారం చేస్తున్న టి. సంతోష్ రెడ్డి,మాజీ పూజారి బి. సందీప్, జి. శ్రావణ్ కుమార్, గోపాల్, సాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు కనకదుర్గమ్మ కాళీ మాత టెంపుల్ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం రోజు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము 2000 సంవత్సర%శీ% నుండి ఆర్. కృష? గౌడ్ కమిటీ అధ్యక్షుడు గా ఉన్నారని,మేము ఆలయానికి సంబంధించిన అన్ని లావాదేవీలు చట్టబద్ధంగానే చేశామని తెలిపారు. పాత కమిటీ లో ఉన్న సభ్యులు భక్తులు ఇచ్చిన విరాళాలను పక్కదారి పట్టించిందనీ, ఓ భక్తుడు అందజేసిన వెండి కోరటం సందీప్ అనే పూజారి ఇంట్లో పెట్టుకున్నాడని అతనే ఒప్పుకున్నట్లు తెలిపారు. శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి 14 లక్షలకు సంబంధించి లెక్కలు చూపాలని, కమిటీలో లేనీ సాయి అనే వ్యక్తి నీ ఆలయ%శీ% లోకి ఎలా రానిచ్చారనీ ప్రశ్నించారు. వాళ్ళు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పకపోతే కోటి రూపాయల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే వారి పై సైబరాబాద్ సీపీ, డీసీపీ, ఎసిపి, సి ఐ లకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. వాళ్ళ ప్రవర్తన నచ్చక కమిటీని నుండి తొలిగించగా ఆలయ పూజారి సందీప్ తన జీవనాధారం పోయిందనీ, తనని పూజారిగా పెట్టుకోవాలని కోర్టుకు వెళ్లాడని పై కోర్టు కొట్టేస్తే జిల్లా కోర్టు కు వెళ్లడం జరిగిందనీ తెలిపారు. ఆలయానికి సంబంధించిన నగలు, డబ్బులు బ్యాంక్ అకౌంట్ తీసి అందులో భద్రపరిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్. కృష? గౌడ్, జనరల్ సెక్రటరీ ఏకాంత్ గౌడ్, జాయింట్ సెక్రటరీ పాపి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ టి.రామచందర్, పూజారి మనోజ్ కుమార్ పాఠక్, కమిటీ సభ్యులు రేఖా,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా వస్తున్న సర్పంచ్ గా దీవించండి

**- తలారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి దుబ్బాకుల నాగేశ్వరి**

**- తలారం దుద్దాగు గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్న దుబ్బాకుల నాగేశ్వరి**



**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):** గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మీ బిడ్డగా వస్తున్న ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని తలారం దుద్దాగు గ్రామ సర్పంచ్ అభ్యర్థి దుబ్బాకుల నాగేశ్వరి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని తల్లారం అనుబంధ గ్రామం దుద్దాగులో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. తల్లారం గ్రామ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బుధవారం తలారం, దుద్దాగు గ్రామాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ప్రచారంలో గ్రామ అభివృద్ధికి అవకాశం కల్పించాలని కోరారు. మహిళలు ప్రచారంలో ఆమెకు బొట్టు పెట్టి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. బ్యాట్ గుర్తుకు ఓటేస్తామని హామీ ఇచ్చి ఆమెకు మద్దతు తెలుపుతున్నారు. అభ్యర్థి మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి కోసం మీ బిడ్డగా వస్తున్న అవకాశం కల్పించాలని కోరారు. తనని గెలిపిస్తే గ్రామంలో సిసి రోడ్లు వీధిలైట్లు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపిస్తానని మౌలిక వసతులు కల్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని చెప్తున్నారు. మీ బిడ్డగా తనను ఒక్కసారి గెలిపించి సర్పంచ్ గా సేవచేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యంపై జాతీయ సదస్సు

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న భారత రాష్ట్రపతి కార్యాలయ మాజీ ఓఎస్డి ప్రెస్ సెక్రటరీ సత్యనారాయణ సాహూ, తెలంగాణ మాజీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి.**



**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):** సుస్థిర అభివృద్ధి లక్ష్యంపై చేవెళ్ళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 10,11న ఎస్ డిజి (సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్ 16 ) శాంతి, న్యాయం బలమైన సంస్థలు అంశంపై బుధ వారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆధునిక సామాజిక- రాజకీయ అంశాలపై చర్చించారు. తెలంగాణ మాజీ ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రధాన అతిథిగా ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి పాల్గొని దలైలామా బోధనలు విలువలు కరుణ సమన్వయం నీతిమంత నాయకత్వంను స్ఫూర్తిదాయకంగా వివరించారు. స్ట్రాంగ్ సంస్థల నిర్మాణానికి ఆత్మశాంతి కరుణ ఎంత ముఖ్యమో వారు వివరించారు. భారత రాష్ట్రపతి కార్యాలయంలో మాజీ ఓఎస్డి ప్రెస్ సెక్రటరీ సత్యనారాయణ సహూ ఇచ్చిన ప్రధాన ఉపన్యాసం శాంతి న్యాయం ప్రజాస్వామ్య విలువలు నైతిక పరిపాలనపై ఆయన చేసిన విశ్లేషణ సదస్సుకు బలం చేకూర్చింది. అయితే సదస్సులో ప్రొఫెసర్ ఎం. రాములు సమావేశంలో పాల్గొని మార్గదర్శక వచనాలు అందించారు. సదస్సులో ప్రధాన ఆకర్షణగా 94 పూర్తి స్థాయి పరిశోధనా పత్రాలతో కూడిన ఐదు సంపాదిత గ్రంథాలు విడుదల చేశారు. కాగా డా. షాజహాన్ సిద్ధిఖీ, ఇంగ్లీష్ విభాగం, తొలి సమావేశాన్ని సమర్థంగా నిర్వహించారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ కె. ముత్యం రెడ్డి, డా. సురేందర్ రెడ్డి, విశిష్టాధితులుగా డా. బి.నాగేశ్వరరావు, అయ్యవరి శ్రీనివాస్, ఎం.గంగాధర్, డా. అలీం ఖాన్ ఫలాకీ, రవుట్ల నర్సయ్య. విద్యావేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. కాలేజ్ ప్రిన్సిపాల్ చీఫ్ మెంటర్ డా.సి. కాంచన లత సదస్సు నిర్వహణలో అధ్యాపకుల బృందం చేసిన కృషిని సదస్సుకు హాజరైన వారు అభినందించారు. సదస్సు కన్వీనర్ డా. మహ్మద్ అబ్దుల్ మాలిక్ సదస్సు లక్ష్యాలు ఎస్ డిజి 16 ప్రాధాన్యంపై రాజకీయ శాస్త్ర విభాగానికి చెందిన కవిత అవగాహనా ఇచ్చారు. నేడు కొనసాగనున్న ఈ సదస్సులో పలు సాంకేతిక సమావేశాలు, పత్రాల ప్రదర్శనలు ఉంటాయని ప్రిన్సిపల్ డా. కాంచనాలత ప్రకటనలో తెలిపారు.




# ఐదేళ్లు ప్రజా సేవకుడిలా పనిచేస్తా

**- అవకాశం కల్పిస్తే.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**- కాశీంభౌళి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాడి రాజేందర్ రెడ్డి.**




**మొయినాబాద్, డిసెంబర్10 (ప్రజా జ్యోతి )** బ్యాట్ గుర్తుకు ఓటువేసి సర్పంచ్ గా ఆశీర్వదిస్తే ఐదేళ్లు ప్రజా సేవకుడిలా పనిచేస్తానని కాశీంబౌళి సర్పంచ్ అభ్యర్థి మాడి విక్రం రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటువేసి సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తనను ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికోసం బ్యాట్ గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాశీంబౌళి గ్రామంను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇస్తూ .. ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**ప్రజలకు ఐదేళ్లపాటు సేవకురాలిగా పనిచేస్తా**

**- బాల్ గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించండి.**

**- తోల్కట్ట సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ ముదిరాజ్**



**మొయినాబాద్, డిసెంబర్ 10(ప్రజా జ్యోతి )** తోల్కట్ట గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి మమత శ్రీనివాస్ ప్రజల నుండి ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు అందించాలని కోరారు. తోల్కట్ట గ్రామంలో బుధవారం ఆమె మద్దతుదారులతో కలిసి ఇంటింటా తిరుగుతూ బాల్ గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తోల్కట్ట గ్రామాభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషిచేస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి తనవంతు నిస్వార్థ సేవలు అందిస్తానన్నారు. ఈసారి అవకాశం కల్పించి నన్ను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. మీ అమూల్యమైన ఓటును బాల్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులను గెలిపించండి

**- గ్రామాల అభివృద్ధికి బాటలు వేయండి**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి**



**తలకొండపల్లి డిసెంబరు10 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో గ్రామస్థులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దోకూరి సునీత రెడ్డి పెద్ద ఎత్తున ర్యాలీ ఉద్దేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఇందిరమ్మ ఇండ్లు గృహ జ్యోతి,సన్న బియ్యము,వంటి ఎన్నో పథకాలను ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటేనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### - ఎత్బార్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్ రెడ్డి



**మొయినాబాద్ :డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి )** సర్పంచ్ గా గెలిపించినట్లయితే మండలంలోని ఎత్బార్ పల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎత్బార్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన అనుచరులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి ఉంగురం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 14న జరిగే సర్పంచి ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం తనకు కేటాయించిన ఉంగురం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎత్బార్ పల్లిగ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగాపని చేస్తామన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించినట్లయితే అభివ ృద్ధి చేసి చూపిస్తామన్నారు,

## ఆశతో కాకుండా ఆశయంతో సర్పంచ్ బరిలో

### - ఆశీర్వదించండి సర్పంచ్ గా గెలిపించండి
### - గ్రామ అభివృద్ధి చేసి చూపుతా



**మొయినాబాద్: డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల వాతావరణం క్షణక్షణం మారుతుంది, గెలుపు దిశగా శ్రీమతి సంధ్య మనోజ్ కుమార్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నాగిరెడ్డి గూడ ప్రజలను కోరారు, ఎవరిని చూసినా మనోజ్ కుమార్ పేరు , ప్రతి ఇంట్లో అదే చర్చ, ఈసారి మార్పు వస్తుంది, గ్రామ సర్పంచ్ శ్రీమతి సంధ్య మనోజ్ కుమార్, వస్తారు, గ్రామంలో ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరించడానికి ప్రయత్నించే మనోజ్ కుమార్, పేదల బాధ దగ్గరగా ఉంటూ, అవసరమైనప్పుడు సహాయం అందిస్తూ ప్రజలలో బలమైన ఆధరణ సంపాదించుకున్నారు, ఆయన స్వభావంలో ఉన్న ఆత్మీయత, అందుబాటుతనం ప్రజలను మరింత దగ్గర చేసింది, అవసరమైనప్పుడు మనకు తోడు నిలిచేది మనోజ్ కుమార్ ఒక్కరే అనే భావన ఎన్నో కుటుంబాలలో బలంగా నెలకొంది, ప్రతి వీధిలో యువత మనోజ్ కుమార్ కొరకు ప్రచార బృందాలుగా మారింది, గ్రామ పెద్దలు మహిళలు, యువత అందరూ స్వఛరేదంగా ముందుకు రావడంతో ప్రచారంలో కొత్త ఊపు వచ్చింది, గ్రామంలోని దేవాలయాలు, ఉత్సవాలు, సంప్రదాయాలలో సంవత్సరాలుగా సేవలు అందించిన మనోజ్ కుమార్ మనవాడే, మన కోసం పనిచేసేవాడే అనే అభిప్రాయం నాగిరెడ్డి గూడ గ్రామం నలుమూలల వ్యాపించింది, గ్రామ సమస్యలను పదవి ఉన్న లేకున్నా పరిష్కరించడంలో ముందు ఉండి సమస్యలను పరిష్కారం చేస్తుండే మనోజ్ కుమార్, ఈసారి గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నాగిరెడ్డి గూడ ఓటర్లను కోరారు,

## తూముకుంటలో 2 కిలోల గంజాయి పట్టివేత




**శామీర్ పేట్, డిసెంబర్ 10, (ప్రజాజ్యోతి)** తూముకుంట స్పోర్ట్స్ స్కూల్ సమీపంలోని శిల్పి దాబా దగ్గర లో శామీర్ పేట్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి విక్రయిస్తున్న శుభోమ్ జెనా అనే వ్యక్తిని బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఒరిస్సా రాష్టానికి చెందిన శుభోమ్ జెనా అనే వ్యక్తి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా 1.980 కేజీల గంజాయి ఉండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ప్రస్తుతం తూముకుంటలోని బ్యాంక్ కాలనిలో నివాసం ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. శుభోమ్ జెనా ఒడిస్సా లోని సిద్ధాంత్ చౌదరి ఏ బబ్లు వద్ద నుంచీ రెండు కేజీల గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ లో ఎక్కువ ధర కు అమ్మాలని ప్రయత్నించినట్లు, ఒప్పుకున్నట్లు, పోలీసులు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

## కాంగ్రెస్ మోసపూరిత హామీలను పంచాయతీ ఎన్నికల్లో పాతరేద్దాం

### - గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి
### - తలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్





**తలకొండపల్లి డిసెంబరు 10 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ మోసపూరిత హామీలను అంతం చేసి అభివృద్ధి ఆకాంక్షతో రాబోయే రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని తలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ అన్నారు. తలకొండపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను మరియు వార్డ్ మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కానుగుల అనిత మల్లేష్‌కు మద్దతు తెలిపి అనంతరం ప్రజలను ఉద్దేశించి కుమ్మరి శంకర్ మాట్లాడుతూ.. ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మండలంలో అన్ని చోట్లా గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యేసును స్మరిస్తూ క్రిస్మస్ వేడుకలు



**శామీర్ పేట్, డిసెంబర్ 10, (ప్రజాజ్యోతి)** యేసు క్రీస్తును స్మరిస్తూ శామీర్ పేట్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట లో బుధవారం ముందస్తు క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా కల్చరల్ కో ఆర్డినేటర్ ధనవేణి మాట్లాడుతూ విభిన్న మతాలకు పుట్టినిల్లు భారతదేశమని తెలిపారు. శాంతా క్లాజ్ వేషధారణలో విద్యార్థులు అలరించారు. చక్కని క్రిస్మస్ నృత్యాలతో కళాశాల విద్యార్థులు సందడి చేశారు. ఈ సందడిలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ శోభ: బాలానగర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు






### - విద్యార్థులు చేసిన నృత్యాలను చూపర్నలను ఆకట్టుకున్నాయి

**బాలానగర్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. క్రీస్తు జననం సందరరేగా ప్రపంచమంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ సభ్యురాలు సిస్టర్ మీనా, సునీత, సుకీర్తి ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్త్రీల ఉద్యమం వ్యవస్థాపకురాలు, వాక్యోపదేశకురాలు డా. థెరెసా పాల్ ముఖ్య అతిథిగా హాజరై, క్రిస్మస్ స్ఫూర్తిని, ఏసుక్రీస్తు ప్రేమ సందేశాన్ని వివరిస్తూ అమూల్యమైన సందేశాన్ని అందించారు.

చిన్నారుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ:

సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ థీమ్‌తో చిన్నారులు ధరించిన ప్రత్యేక వేషధారణలు, ఆపై వారు క్రిస్మస్ ప్రత్యేక గీతాలకు చేసిన నృత్యాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ సందరరేగా యేసుక్రీస్తు జన్మదినానికి గుర్తుగా కేక్ కట్ చేసి ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ సభ్యులు, క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో బాలానగర్ డివిజన్‌లోని క్రైస్తవ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రిస్మస్ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు విజయ్ బాబు, వైజి. కిషోర్, పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. నిస్వార్థంగా అభివృద్ధి చేసి చూపిస్తా

**-గ్రామాభివృద్ధి కోసం మరోసారి అవకాశం ఇవ్వండి**

**-బ్యాట్ గుర్తుకు ఓటేసి మెజార్టీతో గెలిపించండి**

**-గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లోంక శ్రీనివాస్ గౌడ్**



**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):** గ్రామాభివృద్ధి లక్ష్యంగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లోంక శ్రీనివాస్ గౌడ్ గ్రామ ప్రజలను కోరారు. చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రచారంలో లోంక శ్రీనివాస్ గౌడ్ దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ అభివృధి లక్ష్యంగా ముందుకు సాగుదామని మరో మారు అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతారన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా పనిచేస్తానని, మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు.



## బాకారం గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి

**-సర్పంచ్ అభ్యర్థి ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్**

**-కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**



**మొయినాబాద్ :డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి)**డిసెంబర్ 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి సేవ చేసి అవకాశం ఒకసారి ఇచ్చి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బాకారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు, గ్రామంలో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...బాకారం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు, గ్రామ సేవకుడిగా ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి గ్రామ ప్రజలు ఆశీర్వదించిచాలని బాకారం గ్రామ ప్రజలను కోరారు,

## కంటోన్మెంట్ గ్రౌండ్‌లో ఆక్స్‌ఫర్డ్ స్కూల్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**బోయిన్ పల్లి,డిసెంబర్10. (ప్రజా జ్యోతి):** బోయిన్ పల్లి ఆక్స్‌ఫర్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో 2025%--%2026 ఇంటర్నల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం కంటోన్మెంట్ గ్రౌండ్‌లో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్ భానుకా నర్మదా మల్లికార్జున హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బిల్కీస్ సుల్తానా , హెచ్.ఎమ్. వి. రాజు, ఉపాధ్యాయులు సుహాసిని, మౌనిక, రాకేష్, అలాగే ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు పాల్గొన్నారు. టీచర్లు విద్యార్థుల క్రీడా ప్రతిభను అభినందిస్తూ ఆరోగ్యంతో పాటు ఆటలలో పాల్గొని విజయాలు సాధించాలని సూచించారు. కరస్పాండెంట్ షేక్ జునైద్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాసూర్తిని పెంపొందించడమే టోర్నమెంట్ లక్ష్యమని పేర్కొన్నారు. వివిధ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా పోటీలు జరగనున్నాయని స్కూలు నిర్వహణ తెలిపారు.

# మున్సిపాల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**-గాజులరామారం మహాదేవపురం రోడామేస్త్రి నగర్ సరిహద్దుల కోసం**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజుల రామారాం మహాదేవపురం, రోడా మేస్త్రి నగర్, కు సంబంధించిన సరిహద్దుల కోసం కుతుబుల్లాపూర్ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివరణ అడగడం జరిగింది, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తో గాజులరామారం సంబంధించి నా సరిహద్దులు తెలియ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, పుప్పల భాస్కర్, వారాల వినోద్, రుద్ర అశోక్, అద్వకేట్



కమలాకర్, శివ నాయక్, జునైత్, రంజాన్ తదితర నాయకులు పాల్గొన్నారు

# గాజులరామారం చౌరస్తాలో పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి)** బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిజాం నిరంకుశ పాలనపై జమిందారీ వ్యవస్థపై పోరాడిన బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి వేడుకలను గాజులరామారం చౌరస్తాలోని బీసీ ముదిరాజ్ సంఘ నాయకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న ముదిరాజ్ 1860నుండి 1900కాలంలో నాటి నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనను వ్యతిరేకించారని బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్న జమిందారి, దేశముఖ్ కు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, జర్నలిస్ట్ పాండు ముదిరాజ్, జర్నలిస్ట్ జెల్ల శివ ముదిరాజ్, అధ్యక్షుడు దుర్గయ్య ముదిరాజ్ , శ్రీధర్ ముదిరాజ్, పండగ వెంకటేష్, దొంతుల రమేష్ ముదిరాజ్, జితయ్య ముదిరాజ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, డి వెంకటేష్, బంటరపు లక్ష్మణ్ , జెల్ల శివ ముదిరాజ్ , నీరుడి శివ ముదిరాజ్, మెకానిక్ గోపాల్ ముదిరాజ్ , కురాపాటి రాజు ముదిరాజ్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముడిమ్యాల సర్పంచ్ గా పట్టం కట్టండి

**-గ్రామాభివృద్ధి కొరకే సర్పంచిగా పోటీ**

**-ముడిమ్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి గౌడిచెర్ల శ్రీనివాస్**

**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):** ముడిమ్యాల సర్పంచ్ గా పట్టం కట్టండి గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని ముడిమ్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి గౌడిచెర్ల శ్రీనివాస్ అన్నారు. ముడిమ్యాల గ్రామంలో స్థానిక ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... సర్పంచ్ ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామ రూపురేఖల్ని మారుస్తానన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తానన్నారు. గ్రామాభివృద్ధి కొరకే సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. బ్యాట్ గుర్తుకు ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**కేతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గొడుగు యాదయ్య**



**మొయినాబాద్ :డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)**అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాల అభివ ృద్ధి చేసి చూపిస్తానని కేతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గొడుగు యాదయ్య ఓటర్లను వేడుకున్నారు, బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 14న జరిగే సర్పంచి ఎన్నికలలో ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు, కేతిరెడ్డిపల్లి గ్రామ అభివ ృద్ధి, ప్రజల సంక్షేమం, అదేవిధంగా గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా గ్రామంలో విద్యుత్ లైన్ క్రమబద్ధీకరణ, గ్రామంలోని ప్రతి కాలనీలో చెత్తను తీయించి నిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతానని తెలిపారు, గ్రామంలోని పెండింగ్ లో డ్రైనేజీ, సిసి రోడ్లను, నాణ్యమైన విద్య, వైద్యం, ప్రతి ఆరు నెలలకు ఒకసారి గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు, కేతిరెడ్డిపల్లి గ్రామస్తులు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు,

## అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని హనుమాన్ ఆలయంలో మల్లంపేట్ నుండి శబరికి బయలుదేరుతున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి దీక్షలు చేసి శబరికి వెళ్లి ఇరుముడి సమర్పిస్తున్న సందర్భంగా శబరికి క్షేమంగా వెళ్లి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించి సమస్యను పరిష్కరించాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి)** 132 – జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎంక్లేవ్, జీడిమెట్ల గ్రామంలోని హనుమాన్ దేవాలయం సమీపంలో మురుగునీరు లీకేజీ సమస్యను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రజలకు మౌలిక వసతులను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, నువ్వు నేటి సమస్యను పరిష్కరించేందుకు వెంటనే భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచి కొత్త లైన్లను నిర్మించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యంగా కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కాలే నాగేష్, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, తోకల నాగేష్‌రెడ్డి, సమ్మయ్య నేత, కాలే గణేష్, శ్రీకాంత్, బాల మల్లేష్, విజయ్ హరీష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కూకట్ పల్లి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :**

కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. మెహిదీ పట్నం ఇండస్ట్రీ ఏరియాలో "ఏపీ ఫ్యాబ్రికేషన్ వర్క్‌షాప్" లో సంతోష్ కుమార్, మత్తు అనే ఇద్దరు కార్మికులు ఫ్యాబ్రికేషన్ వర్క్‌షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి పని చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూన్న సందర్భంగా ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం జనవరి నెల రావలసిన వేతనం ఇద్దరికీ కలిపి 60000/–రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ ఓనర్ ఎండి. పాండే నీ ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెంది తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మెహదీపట్నం లో ఉండే ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. పాండే తో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం, 60000/– వేల రూపాయలు ఇప్పించారు. ఫ్యాబ్రికేషన్ కార్మికులు సంతోష్ కుమార్, మత్తు, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# 2025-26 ఆల్ ఇండియా ఎస్ బిఐ ఇంటర్ సర్కిల్ కబడ్డీ టోర్నమెంట్ హైదరాబాద్

**- ఆల్ ఇండియా ఎస్ బి ఐ ఇంటర్ సర్కిల్ కబడ్డీ**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):** టోర్నమెంట్ 2025–26 డిసెంబర్ 9, 2025న సాయంత్రం 6:00 గంటలకు హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర రెడ్డి ఇండోర్ స్టేడియంలో అధికారికంగా ప్రారంభించబడింది. ప్రారంభ సెషన్ ముఖ్యాంశాలుప్రతిష్టాత్మక ప్రారంభ సెషన్‌లో అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. పొన్నంబలం మురుగన్, చీఫ్ జనరల్ మేనేజర్, కార్పొరేట్ సెంటర్ రవి కుమార్ వర్మ, జనరల్ మేనేజర్, ఎన్ డబ్ల్యూ– సతీష్ కుమార్, జనరల్ మేనేజర్, ఎన్ డబ్ల్యూ –%××% ప్రియదర్శి పంకజ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ %ఓ% సి డి ఓ కె. చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీ, ఏఐఎస్బిఐ ఎస్ఎఫ్ హెచ్. శంకర్, ప్రెసిడెంట్, ఎస్బిఐ ఓ ఏ హైదరాబాద్ సర్కిల్. ఆంజనేయ ప్రసాద్, జనరల్ సెక్రటరీ, ఎస్బిఐ ఓ ఏ హైదరాబాద్ సర్కిల్ కె. ఎస్. శాండిల్య, సి డబ్లు సి సెక్రటరీ జనరల్ సెక్రటరీ, ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ కార్యక్రమం ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనతో ప్రారంభమైంది, ఆ తర్వాత వేదికపైకి ప్రముఖులకు అధికారిక స్వాగతం లభించింది. క్రీడా స్ఫూర్తి స్నేహశీలతపై దృష్టి ఉద్యోగులలో జట్టు స్ఫూర్తి, శారీరక దృఢత్వం స్నేహశీలతను పెంపొందించడంలో క్రీడా కార్యకలాపాల కీలక పాత్రను వక్తలు నొక్కిచెప్పారు. పొన్నంబలం మురుగన్, సిజిఎం, పాల్గొనే అన్ని జట్లు గొప్ప విజయాన్ని




కోరుకుంటున్నారని, టోర్నమెంట్ అంతటా నిజమైన క్రీడా స్ఫూర్తిని నిలబెట్టుకోవాలని వారిని ప్రోత్సహిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. ప్రసంగాల తర్వాత, పొన్నంబలం మురుగన్‌ను అన్ని జట్టు కెప్టెన్లకు పరిచయం చేశారు, తరువాత పాల్గొనే ఆటగాళ్లతో గ్రూప్ ఫోటో సెషన్ జరిగింది. ఏజీఎం ప్రతిపాదించిన ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. ప్రారంభ మ్యాచ్ ఫలితం టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ హైదరాబాద్ సర్కిల్, కోల్‌కతా సర్కిల్ మధ్య జరిగింది. పోటీకి ఉత్కంఠభరితమైన ప్రారంభంలో హైదరాబాద్ సర్కిల్ కోల్‌కతా సర్కిల్‌పై విజయం సాధించింది.

# ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి)** మెహిదీ పట్నం ఇండస్ట్రీ ఏరియాలో "ఏపీ ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్" లో సంతోష్ కుమార్, మత్తు అనే ఇద్దరు కార్మికులు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో పని చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూన సందర్భంగా ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది.. మొత్తం జనవరి నెల రావలసిన వేతనం ఇద్దరికీ కలిపి 60000/–రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ వర్క్‌షాప్ ఓనర్ ఎండి. పాండే నీ ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెంది తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి.. హుటాహుటిన మెహదీపట్నం లో ఉండే



ఫ్యాబ్రికేషన్ వర్క్‌షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. పాండే తో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం, 60000/– వేల రూపాయలు ఇప్పించడం జరిగింది....ఫ్యాబ్రికేషన్ కార్మికులు సంతోష్ కుమార్, మత్తు, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...

# సంక్రాంతి సందర్భంగా నిషేధిత చైనా మాంజా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి:

**-కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ప్రజల విన్నపం"**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)** కేపీ వివేకానంద శాసనసభ్యులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం తెలంగాణ రాష్ట్రం విషయము సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలకు చైనా మాంజా తో విక్రయిస్తున్నటువంటి విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకునే విషయమై తమరితో మనవి చేయునది ఏమనగా స్థానికంగా కొందరు వ్యాపారస్తులు దొంగచాటుగా నిషేధిత మాన్ జాను ( దారాన్ని) విక్రయిస్తున్నారు దీని వలన రోడ్లపై వెళ్లే ద్విచక్ర వాహణ దారులకు, పక్షులకు ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉన్నది గతంలో ఒక మిలిటరీ అధికారి కూడా దారంతో తెగి చనిపోవడం జరిగింది, నిన్నగాక మొన్న హైదరాబాదులో కూడా ఇటువంటి సంఘటన జరిగింది కావున విక్రయ దారులపై చట్టప్రకారం చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి తమరు అడ్రస్ చేయవలసిందిగా తమరి ద్వార కోరుతూ



ఉన్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ మన్న న్, డాక్టర్ హుస్సేన్, రాజు మరియుఇతరులు, ఎమ్మెల్యే విన్నపము, చేసినారు

## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

**కూకట్ పల్లి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీ స్నేహ మోడల్ స్కూల్ లో క్రిస్మస్ మాసం సందర్భంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ మాట్లాడుతూ డివిజన్ లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్



శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, మురళి మోహన్, పోశెట్టిగౌడ్, స్నేహ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమతరాజ్, కరస్పా ండెంట్ ఎం.రాజు, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## -సర్పంచ్ అభ్యర్థిపై సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేస్తా

## -గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్



**తాండూరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి: –** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇక ప్రచార కార్యక్రమాలు చేపట్టడం నిలిపివేసినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఇదంతా కూడా పట్టించుకోని అధికార పార్టీకి చెందిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గౌతాపూర్ సర్పంచ్ అభ్యర్థి జన్నే సృజన తరపున ప్రచారం చేయడం కోసమే 500 వరకు జనాలను కూడగట్టారని గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గౌతాపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు రామ్ రెడ్డి, నరేందర్ రెడ్డిల ఇంటి వద్దకు 500 మంది ప్రజలు ఎందుకు వస్తారని ప్రశ్నించారు. సర్పంచ్ అభ్యర్థి తరపున ప్రచారం చేయడం కోసమే ఈ జనాలను కూడా కట్టారని విమర్శించారు. ఇట్టి విషయాన్ని తాండూరు సబ్ కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని చెప్పారు. అదేవిధంగా మహిళలని కూడా చూడకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారని గుర్తు చేశారు.

# మానవత్వంతో పలకరించేందుకు వచ్చా

## -రామ్ రెడ్డి తో తనకు ఎన్నో ఏళ్ల సంబంధం ఉంది

## -నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ తప్పిదాలు చేయను

## -తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి : –** మానవత్వంతో తనకున్న స్నేహబంధం తోనే పలకరించడానికి వచ్చానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మీడియాతో చెప్పారు. ఎన్నికల నియమాలను పాటించడం తనకు తెలుసని గత 30ఏళ్లుగా రాజకీయ జీవితంలో కొనసాగుతున్నాని అని చెప్పారు. జెడ్పిటిసిగా, డిసిసిబి ఛైర్మన్గా ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న తనకు ఎన్నికల నియమాలు ఎలా ఉంటాయో కూడా తనకు తెలుసు అన్నారు. ఓడిపోతామని భయంతోనే తాను పలకరించేందుకు వచ్చినా ఇంటి పైకి కావాలని వచ్చి ఎమ్మెల్యే డౌన్ డౌన్ అని చెప్పే పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పదేళ్లపాటు గ్రామపంచాయతీకి ప్రాతినిధ్యం వహించి ఏమి చేయలేని నువ్వు ప్రస్తుతం ఏమి చేయడానికి వచ్చావో ప్రజలకు తెలుసన్నారు. కావాలని రద్దంతం ఓ పెద్ద మనిషిగా రామ్ రెడ్డిని గౌరవించి పలకరించడానికి వచ్చానని చెప్పారు. అనవసరంగా మాపైన బురద జల్లె రాజకీయాలు మానుకోవాలని గుర్తు చేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్లక్ష్యం

## - సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించిన పలువురు పోలింగ్ సిబ్బందిని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బషీరాబాద్, దాల్తాబాద్ మండలాల్లో జరిగిన తనిఖీల్లో గైర్హాజరు ఉన్న పోలింగ్ సిబ్బంది, ప్రిసైడింగ్ అధికారులపై కలెక్టర్ కఠిన చర్యలు తీసుకున్నారు. పటేల్ చెరువు తండా ఎస్జిటి మానస, నీటూరు పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నసీం రెహనా, పెద్దేముల్ మండల ఎంపీపీఎస్కు చెందిన స్కూల్ అసిస్టెంట్ అన్నపూర్ణతో పాటు దాల్తాబాద్ మండలానికి చెందిన ప్రిసైడింగ్ అధికారులు వంగరి అఖిల్, తన్వీర్ ఫాతిమా, రాజశేఖర్, నాటికరూ నీలప్ప, తలారి పద్మమ్మ, కే. మౌనిక, విజయలక్ష్మి, కాల్కొండి గోపి సాయి, పానుగంటి శారద, ఎండి ఆయుబ్ పాష, సిందే శ్రీనివాస రమేష్, ఎక్కేల్లి భీమయ్య, సబీహ సుల్తానా, ఇస్రా జాబిన్లను కూడా గైర్హాజరు నిమిత్తం సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి అధికారి శ్రద్ధగా పని చేయాలి

## -జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి): జిల్లాలో నేడు జరిగే మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. పెద్దేముల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాండూర్ ఎంపిడిఓ కార్యాలయం, అనంతరం బొంరాసుపేట్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బాక్సులు తదితరాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రిని సక్రమంగా వేరు చేసి సిద్ధం చేయాలని, సిబ్బందికి రవాణా, అల్పాహారం%-%భోజనం, త్రాగునీరు, లైటింగ్ వంటి సౌకర్యాలను కల్పించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఏ లోపాలు కనిపించినచో వెంటనే తెలియజేయాలని చెప్పారు. రూట్వారీగా బస్సుల రాకపోకలను కూడా కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కమటం శ్రీలత

## నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ



**కూకట్ పల్లి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షురాలుగా కంటం శ్రీలత నియామకమైంది. ఈ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ హబ్సిగూడలోని కార్యాలయం లో కమటం శ్రీలతకు నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన కమటం శ్రీలత మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు తనవంతు కృషి చేస్తూ మహిళల అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో, ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఈ నూతన కార్యవర్గంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలుగా భూమ గారి శివరంజని, మేడ్చల్ జిల్లా సెక్రటరీగా కొట్టే అరుణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా గాజుపాటి ఆండాలు, శేరిలింగంపల్లి కన్వీనర్ గా శీలం మమత, డివిజన్ అధ్యక్షురాలుగా తేలు సునీత లు నియామకమయ్యారు. మా అందరికీ ఈ పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ కి ధన్యవాదములు తెలిపారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిని సస్పెండ్ చేసిన కలెక్టర్:



**కొడంగల్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రిసైడింగ్ అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధ వారం దాల్తాబాద్ మండలానికి చెందిన గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులుగా నియమించడం జరిగింది. వీరు విధుల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినందున జిల్లా కలెక్టర్ వీరిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. 1. వంగరి అఖిల్ 2. తన్వీర్ ఫాతిమా 3. రాజశేఖర్ 4. నాటికరూ నీలప్ప 5. తలారి పద్మమ్మ 6. కే .మౌనిక 7. విజయలక్ష్మి 8. కాల్ కొండి గోపి సాయి 9. పానుగంటి శారద 10. ఎండి ఆయుబ్ పాష 11. సిందే శ్రీనివాస రమేష్ 12. ఎక్కేల్లి భీమయ్య 13. సబీహ సుల్తానా 14 ఇస్రా జాబిన్ లను ఎన్నికల విదు లకు గైరహజరు అయినందున వీరిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారి చేసారు.

# ఓటమి భయంతో అక్రమ కేసులు

## -డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కోట్పల్లి మండలం బార్వాద్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎర్రోళ్ల జ్యోతి నర్సింలు మరిది తో పాటు మామపై పెట్టిన కేసులను అక్రమమని పేర్కొంటూ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయం పట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపులకు దిగుతోందని విమర్శించారు. అధికారం దుర్వినియోగంతో కుట్రపూరితంగా కేసులు పెడుతున్నారని తెలిపారు. కేసులు పెట్టి భయపెట్టలేమని డాక్టర్ ఆనంద్ హెచ్చరించారు. గ్రామ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, తిరిగి కెసిఆర్ నాయకత్వంలోనే ప్రభుత్వం ఏర్పడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.